# కర్రపెండలంలో నారుమడి యాజమాన్యం

డా. జే. సురేష్ కుమార్, డా. ఎస్. సునిత మరియు డా. కె. మమత

**కర్రపెండలం** మన దేశంలో ఆహార పంటగానే కాక వాణిజ్య పరంగా కూడ కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గఢ్ మరియు ఈశాన్య రాష్ట్రాలలో సాగులో ఉంది. ఈ పంట ప్రధానంగా శాఖీయోత్పత్తి ద్వారా అనగా కాండపు ముక్కలు/ముచ్చెల ద్వారా ప్రవర్ధనం చేయబడుతుంది. కావున విత్తనపు ముచ్చెల తయారీలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే అధిక దిగుబడి పొందటానికి అవకాశం ఉంది. అలాగే శాఖీయొత్పత్తి ద్వార ప్రవర్ధనం చేయబడే కర్రపెండలం వంటి పంటలలో పురుగులు, తెగుల్ల బెడద ఎక్కువగా ఉండటమే కాకుండా వీటి నిల్వ సామర్ధ్యం తక్కువగా ఉండటం మరియు తక్కువ దిగుబడులు గమనించడం జరుగుతుంది. అంతేకాకుండ వర్షాలు సకాలంలో పడకపోవడం కూడా ప్రధాన సమస్య. అందువల్ల ప్రధానపొలంలో నాటుకోవడానికి 1-3 వారల ముందుగా నారుమడిని వేసుకున్నట్లయితే ఈ స్వమస్యలన్నీటిని అధిగమించవచ్చు. అంతే కాకుండా ఈ పద్ధతి వల్ల ఆరోగ్యవంతమైన విత్తన కర్రను పొందే అవకాశం ఉంది. నారుమడి యాజమన్యంలో పాటించవలసిన మెలకువలను క్రింద వివరించడమైంది

ఆరోగ్యవంతమైన పూర్తిగా పక్వత చెందిన చీడపీడలు లేని మొక్కల నుండి 2-3 సెం.మి. మందం గల కొమ్మలను విత్తన కర్రగా ఎంచుకోవాలి. కొమ్మపైన 30 సెం.మి. భాగాన్ని తొలగించి మధ్యభాగాన్ని 15-20 సెం.మి. పొడుగుతో 8-12 మొగ్గలు గల ముచ్చెలుగా కోసుకోవాలి. ఈ ముచ్చెలను 0.1-0.2 శాతం శిలీంద్రనాశని (కార్బండేజిం) మరియు మరియు క్లోరిపైరిఫాస్ 0.02 శతం కలిపిన ద్రావణంలో 5 నుండి 10 నిమిషాల సేపు ముంచి నీడలో ఆరనిచ్చి నాటుకోవాలి. హెక్టారుకు సరిపడ విత్తన కర్ర కొరకు 40 చ.మి. విస్తీర్ణం గల 1 మి. వెడల్పు 15 సెం.మి. దూరంలో నిలువుగా నాటుకొన్నట్లయితే ఒక చదరపు మీటరుకు 400 ముచ్చెల వరకు నాటుకోవచ్చు. అధిక సాంద్రతలో అనగా 700-800 ముచ్చెలను నాటుకున్నట్లయితే ఒక వారం తరువాత ప్రధాన పొలంలో నాటుకోవచ్చు. నాటిన తరువాత ఎండిన కొబ్బరి ఆకులతో నారుమడిని కప్పి ఉంచినట్లయితే ముచ్చెలు ఎండిపోకుండా కాపాడవచ్చు . ఈ వారం రోజులలో ముచ్చెలు వేరు తొడిగి ప్రధానపొలంలో నాటడానికి సిద్ధంగా తయారవుతాయి. వర్షాలు ఆలస్యమైనట్లయితే 2-3 వారల వరకు ముచ్చెలను నారుమడిలో ఉంచవచ్చు.



# నారుమడి యాజమాన్యంలో వివిధ దశలు





పదునైన కత్తితో ముచ్చెలు కోసే విధానం




15-20 సెం.మి పొడవుగల
విత్తనపు ముచ్చెలు



విత్తనపు ముచ్చెలను
నారుమడిలో నాటుట



కొబ్బరి ఆకులతో మల్చింగ్
చేయటం



వేరుతొడిగి చిగురించిన
విత్తన కర్ర ముక్కలు



నాటడానికి సిద్ధంగా ఉన్న ముచ్చెలు





ప్రధాన క్షేత్రంలో నాటడానికి సిద్ధంగా ఉన్న వేరుచేయబడిన
ఆరోగ్యవంతమయిన ముచ్చెలు

## ఉపయోగాలు

- ఒక హెక్టారుకు కావలసిన విత్తన ముచ్చెల తయారీకి 40 చ.మి. స్థలం సరిపోతుంది.
- ఆరోగ్యవంతమైన ఎటువంటి తెగుళ్ళు లేని విత్తన ముచ్చెలను ఎంపిక చేసుకునే అవకాశం వుంది
- పంట అంతా సమానంగా ఉంటుంది
- వర్షాలు ఆలస్యమైనప్పటికి పంట వేసే అవకాశముంది.

పంట ఉత్పత్తి సాంకేతిక కరపత్రం
సెప్టెంబరు, 2021

డా. ఎం.ఎన్.షీల, సంచాలకులు
ద్వారా ప్రచురించబడింది.

భా. వ్య. ప. మం-కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ,
శ్రీ కార్యం, తిరువనంతపురం, 695 017, కేరళ
ICAR-Central Tuber Crops Research Institute
Indian Council of Agricultural Research
Sreekariyam P.O., Thiruvananthapuram 695017, Kerala

ఫోన్: (91) (471) 2598551 - 2598554; ఫాక్స్: (91) (471) 2590063;
ఈ మైల్: director.ctcri@icar.gov.in;
వెబ్ సైట్: http://www.ctcri.org